## రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసిన డిఎస్‌పి



ప్రజాపక్షం/మర్రిగూడ: మర్రిగూడ పోలీస్ స్టేషన్ ను మంగళవారం దేవరకొండ డిఎస్‌పి గిరిబాబు ఆకస్మిక తనిఖీ ఈ చేసి రికార్డులను, స్టేషన్ పరిసరాలను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరము మాట్లాడుతూ స్టేషన్ సిబ్బందికి వచ్చిన ఫిర్యాదు దారులతో ఏ విధంగా మెలగాలి, సైబర్ క్రైమ్, ఆన్లైన్ మోసాలు, మాదకద్రవ్యాలు, నియంత్రణ గురించి ప్రజలతో అవగాహన కల్పించాలని సూచించారు. వీరి వెంట నాంపల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ అనంతుల నవీన్ కుమార్, మర్రిగూడ సబ్ ఇన్‌స్పెక్టర్ కృష్ణారెడ్డి సిబ్బంది ఉన్నారు.


# ప్రజాపక్షం
# జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

బుధవారం | 04 డిసెంబరు, 2024 | పేజీలు : 5


## ఏడాది పాలన పూర్తిగా విఫలం

ప్రజాపక్షం/యాదగిరిగుట్ట : కాంగ్రెస్ ఏడాది పాలన పూర్తిగా విఫలం అయ్యిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య విమర్శించారు. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాదిలో కాంగ్రెస్ పార్టీ పాలన పూర్తిగా విఫలమైంది రెండు సార్లు ముఖ్యమంత్రి గుట్టకు వచ్చి రూపాయి కేటాయించలేదని అన్నారు. వేరే దేవస్థానం దర్శనానికి వెళ్లి అక్కడ వందల కోట్లు ప్రకటించారన్నారు. గత బీఆర్ఎస్ హయంలో 183 కోట్లతో మంజూరైన మెడికల్ కళాశాల ఏమైందని ప్రశ్నించారు. మల్లాపురం గ్రామంలో 64 సర్వే నెంబర్లు గత ప్రభుత్వం వైటిడిఏ 20 ఎకరాలు కేటాయించిందని, ఎమ్మెల్యే చొరవ తీసుకొని మల్లాపురం 64 సర్వే నెంబర్‌లో వైద్య కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. రేవంత్ రెడ్డి గారు 420 హామీలు ఇచ్చి ఒక్క హామీను కూడా నెరవేర్చలేదన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ సెక్రటరి జనరల్ నరహరి, యువజన విభాగం అధ్యక్షులు ముఖ్యర్ల సతీష్ యాదవ్, అరే శ్రీధర్, అశోక్, అంకం నరసింహ, పి.సత్యనారాయణ, ఎండి.యాకూబ్, బండి వాసు, దండబోయిన వీరేశం, వాసం రమేష్, క్రాంతి, కే.నరసింహారెడ్డి, పయ్యావుల శీను, బండ రామస్వామి, నజీర్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.



## యాదాద్రి లక్ష్మీనరసింహ దేవాలయంలో మిగిలిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలి



ప్రజాపక్షం/యాదగిరిగుట్ట : యాదాద్రి దేవాలయంలో మిగిలిన అభివృద్ధి పనులను వెంటనే పూర్తిచేయాలని కోరుతూ యాదగిరిగుట్ట శ్రీయాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారి దేవాలయం కార్యనిర్వహణాధికారి ఈవోకు సిపిఐ జిల్లా అధ్యక్షులు గోద శ్రీరాములు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదగిరిగుట్ట దేవాలయం తెలంగాణ రాష్ట్రములో తిరుపతిగా పేరుగాంచిన దేవాలయమునకు శ్రీస్వామి వారిని దర్శించుకొనుటకు వేలాదిగా భక్తులు తరలివస్తున్నారు. కావున ఇక్కడకు వచ్చిపోయే భక్తులకు మెరుగైన సౌకర్యాలు ఏర్పాటుతో పాటు పాతగుట్ట దేవాలయానికి సంబంధించిన వసతులపైన తక్షణమే చర్యలు తీసుకొనుటకు తమరికి ఈ మెమోరాండం ఇచ్చినట్లు తెలిపారు. కొండపైననే శ్రీసత్యనారాయణస్వామి వారి వ్రత పూజలు చేసుకొనేలా నిర్మాణాలు చేయాలని యాదగిరిగుట్టకు చేరుకోగానే భక్తులకు మైకుల ద్వారా శ్రీలక్ష్మీ నరసింహస్వామి నామస్మరణ వచ్చే విధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. దీక్షాపరులకు గతంలో లాగానే కొండపైననే వసతి కల్పించాలని కోరారు. పట్టణం లోకి భక్తులు చేరుకున్న తర్వాత ఎక్కడి నుండి ఎక్కడి వెళ్లాలో అర్థం కాకుండా ఉన్నది. అందుకు గాను అన్ని ప్రాంతాలలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. శని, ఆదివారాలలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు ఇబ్బంది కలగకుండా ఆర్టీసీ వారు అన్ని డిపోల నుండి బస్సులు వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని, టెంపుల్ సిటీలో కాటేజీల నిర్మాణం చేపట్టాలని కోరారు. కొండపైకి వచ్చే భక్తులకు ఏదైన ఆరోగ్య సమస్యలు వస్తే ఇబ్బంది జరగకుండా 10పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలి. ఎంబిబిఎస్ డాక్టర్లను నియమించి సేవలను అందించాలన్నారు. కొండకింద బస్సు డిపో సమీపంలో ఉన్న పాత హైస్కూల్ ఖాళీ స్థలంలో వసతి భవనాలు నిర్మించాలని, యోగానంద నిలయం, పాత భవనాన్ని మొత్తం తొలగించి భక్తులకు వసతి గదులు నిర్మాణం చేయాలన్నారు. గుట్ట బస్ స్టేషన్లోకి గతంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చే బస్సులు ప్రస్తుతము బస్టేషన్ను రావడం లేదు కావున ప్రతి బస్సు బసస్టేషన్ లోపలికి వచ్చేటట్లు ఆర్టీసి అధికారులకు సూచన ఇవ్వవలసిందిగా కోరారు. కొండ క్రింద రింగ్ రోడ్ చుట్టూ పరిశుభ్రత లేదు. గార్డెన్లో పందులు, కుక్కలు సంచరించడం వల్ల అపరిశుభ్రత ఏర్పడుతున్నందున భక్తులకు ఆ ప్రాంతంలో కూర్చోని సేదతీరడం కోరకు పరిశుభ్రంగా ఉంచుట కొరకు చర్యలు తీసుకోవాలని, రింగ్ రోడ్ చుట్టూ మరుగుదొడ్డు, మూత్రశాలలు ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరించాలని కోరారు. రింగ్‌రోడ్డు చుట్టూ రాత్రి సమయాలలో కొన్ని ప్రాంతాలలో లైట్లు వెలగడం లేదు. కావున అన్ని లైట్లను వెలిగించేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవల కాంట్రాక్ట్ పద్ధతిలో తీసుకున్న ఉద్యోగులకు కనీస వేతన చట్టం ప్రకారంగా వేతనం ఇవ్వాలని, అదేవిధంగా స్థానికంగా ఉన్న నిరుద్యోగులకు ఈ కాంట్రాక్ట్ ఉద్యోగాల్లో అవకాశం కల్పించాలని కోరారు. వాహన పూజలను కొండపైన చేసుకొనుటకు భక్తులకు అవకాశం కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా సమితి, మండల సమితి, పట్టణ సమితి కళ్లెం కృష్ణ, గోరేటి రాములు, కొల్లూరు రాజయ్య, ఉప్పల ముత్యాలు, చెక్క వెంకటేష్, బండి జంగమ్మ, మాజీ కోఆప్షన్ పేరబోయిన పెంటయ్య, మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్, చిగుళ్ల లింగం, అన్నమైన వెంకటేష్ పాల్గొన్నారు.

## టిప్పర్ పట్టివేత



ప్రజాపక్షం/చింతలపాలెం: అక్రమంగా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకిస్తూ ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్‌ను చింతలపాలెం ఎస్ఐ అంతిరెడ్డి పట్టుకున్న సంఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం జగ్గయ్యపేట నుండి చింతలపాలెంకు అక్రమంగా ఇసుకను టిప్పర్ ద్వారా తరలిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు టిప్పర్‌ను పట్టుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. టిప్పర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## వికలాంగుల దినోత్సవం



ప్రజాపక్షం/చింతలపాలెం: వికలాంగులు తమ అంగవైకల్యాన్ని చూపి కుంగిపోవద్దని, జీవితంలో చదువు అత్యంత విలువైనదని చింతలపాలెం ఎస్ఐ అంతిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వికలాంగులు ఎన్నో అవరోధాలను, కష్టాలను ఎదుర్కొంటూ జీవితాన్ని జయిస్తూ మనందరికి స్ఫూర్తినిస్తున్న వికలాంగులకు మనం చేయూతనివ్వాలని కోరారు. వికలాంగుల దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల జిల్లా మహిళ అధ్యక్షురాలు నరాల రాజ్యలక్ష్మి, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.

# సేవకు పదవే ముఖ్యం కాదు..

### ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి



ప్రజాపక్షం/ హాలియా: సేవ చేయాలనే మంచి ఆలోచన మనసులో ఉంటే దానికి పదవి ముఖ్యం కాదని సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. చలికాలంలో విద్యార్థులు వసతిగృహాలలో చలిచాలని చెద్దర్లతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తించిన ఆయన తన సొంత ఖర్చులతో తన నియోజకవర్గం లో ఉన్న వసతి గృహ విద్యార్థిని విద్యార్థులకు రంగులను పంపిణి చేయాలని నిర్ణయించుకున్నారు. అనుకున్నదే తడవుగా భావించిన ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి నియోజకవర్గంలోని అన్ని మండలాలలో గల ప్రభుత్వ వసతి గృహ విద్యార్థిని విద్యార్థులకు తన సొంత ఖర్చులతో 7500 మంది కి రగ్గలను పంపిణీ చేయాలని నిర్ణయించి ఆ కార్యక్రమాన్ని మంగళవారం కోలాహలంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం అనుముల మండలం లో గల ప్రభుత్వ వసతి గృహ విద్యార్థిని విద్యార్థులకు రగ్గుల పంపిణీ కార్యక్రమాన్ని కన్నుల పండుగ నిర్వహించారు. ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి తమ ఇబ్బందులను గుర్తించి రగ్గులను పంపిణీ చేయడంపై తమ అభిమానాన్ని జై వీర్ అన్న అనే పేరుగల ఆకారంతో వారు నిలబడి ఎమ్మెల్యే పై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు వసతి గృహాలలో సరియైన దుప్పట్లు లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తన పరిశీలనలో గమనించాలని తెలిపారు. తన వ్యక్తిగత ఖర్చులతో సాగర్లో స్వైవే, హాలియా జూనియర్ కళాశాలలో డబుల్ డెస్క్ బెంచీలు, ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాల లో చదువుతూ వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థిని విద్యార్థులకు రగ్గుల పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో హాలియా మున్సిపల్ చైర్ పర్సన్ ఎడవెల్లి అనుపమ నరేందర్ రెడ్డి, పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ లు తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, అంకతి సత్యం, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ చంద్రశేఖర్, కాకునూరు నారాయణ గౌడ్, గౌని రాజా రమేష్ పాల్గొన్నారు.

## విజయోత్సవాలు

ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా అర్బన్ డే సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. భువనగిరి పట్టణం లోని అర్బన్ కాలనీలో స్టామ్ వాటర్ డ్రైన్ మరియు సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం భువనగిరి పట్టణం రావిభద్రారెడ్డి గార్డెన్స్‌లో మహిళా సంఘాల వారికి బ్యాంకు లింకేజీ చెక్కుల పంపిణీ, సీసీ కెమెరాలు ప్రారంభోత్సవంలో మరియు పారిశుధ్య కార్మికులకు పిపిఈ కిట్స్ పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ హనుమంత రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాపాలన విజయోత్సవాల భువనగిరి అసెంబ్లీ కోఆర్డినేటర్ డా॥ పట్లోళ్ల రఘువీర్ రెడ్డి పాల్గొన్నారు.



## సిఎం పర్యటనకు ఏర్పాట్లు

ప్రజాపక్షం/నార్కట్ పల్లి: మండలం పరిధిలోని బ్రాహ్మణవెల్ల రిజర్వాయర్‌ను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అతి త్వరలో ప్రారంభోత్సవం చేయనున్న నేపథ్యంలోజిల్లా అదనపు కలెక్టర్ ఎల్ శ్రీనివాస్ మండల అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటనకై బ్రాహ్మణ వెల్లం ల గ్రామంలో హెలిప్యాడ్ స్థల పరిశీలనతో పాటు ఉదయ సముద్రం పైలాన్ ప్రాజెక్టు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈఈ గంధం శ్రీనివాస్ రెడ్డి,డి ఈ విఠల్, శ్రీనివాస్,తహసీల్దార్ ఎల్. వేంకటేశ్వర్ రావు, ఏ ఈ ఆంజనేయులు, నవీన్ కుమార్, రాజశేఖర్ రెడ్డి, ఆర్ఐ తరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## కళ్యాణలక్ష్మి వరం

**ప్రజాపక్షం/బీబీనగర్ :** పేదింటి ఆడపడుచులకు కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు వరం లాంటివని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం బీబీనగర్ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ పథకాల ద్వారా మంజూరైన చెక్కులను ఆయన పంపిణి చేశారు. వివిధ గ్రామాలకు మంజూరైన రూ.27 లక్షల 312 సీఎం రిలీఫ్ ఫండ్ రూ.10 లక్షల చెక్కుల ద్వారా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎం శ్రీధర్, ఎంపీడీవో వై.శ్రీనివాస్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ మెట్టు శ్రీనివాసరెడ్డి, భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొలిచెలిమెల శ్యామ్ పాల్గొన్నారు.

## అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి కృషి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని 17వ వార్డులో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీని కౌన్సిలర్ లావూరి రవినాయక్‌తో కలిసి ఆయన పరిశీలించి మాట్లాడారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీని క్లీన్‌చేసి ప్రజల ఇబ్బందులను తీర్చేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వికలాంగుల సమస్యలను పరిష్కరించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వీహెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొత్త వెంకన్న అన్నారు. మంగళవారం ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం వికలాంగులకు రూ.6వేల పింఛన్ చేయాలని, ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ ఉద్యోగాల్లో 5శాతం రిజర్వేషన్ కల్పించాలని, డబుల్ బెడ్‌రూమ్‌లు అందించాలన్నారు. కార్యక్రమంలో ఎండి.అహ్మద్‌ఖాన్, రమేష్, పోలగాని వెంకటేష్, రాచూరి సైదులు, చింతల బాలకృష్ణ, సైదులు, సోమయ్య, వెంకన్న,రామారావు, ఎల్లయ్య, విష్ణువర్ధన్ చారి తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి గ్రామానికి నాణ్యమైన బిటి రోడ్లు

**ప్రజాపక్షం/చింతపల్లి :** ప్రతి ఆవాసము నుండి మండల కేంద్రానికి బిటి రోడ్లు, సిసి రోడ్లను నిర్మించి నియోజకవర్గభివృద్ధికి కృషి చేస్తానని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. మండల పరిధిలోని గొడకొండ్ల, కుర్మపల్లి గ్రామాలలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. అనంతరం బాలునాయక్ మాట్లాడుతూ రోడ్ల భవనాల శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సహకారంతో మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి డబుల్ రోడ్లను నిర్మిస్తామన్నారు. సైన్స్‌ఫేర్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన గొడకొండ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి తోళ్ళ అజయ్‌ని ఎంఎల్‌ఏ అభినందించారు. విద్యార్థి అజయ్‌కి మాజీ



ఎంపిపి కొండూరు భవానిపవన్ కుమార్ 40వేల రూపాయల చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, సిరాజ్‌ఖాన్, మండల పార్టీ అధ్యక్షుడు నాగభూషణం, వెంకటయ్యగౌడ్, రవినాయక్, గోవర్ధన్, శ్రీశైలం, నర్సిరెడ్డి, డిఇ జీవన్‌సింగ్, ఎంపిడిఓ సుజాత, పంచాయతీ కార్యదర్శి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## దేవాదాయ భూములను పరిరక్షిస్తాం



**ప్రజాపక్షం/చిట్యాలః** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ శివారులోని శ్రీ తిరుమలనాథ స్వామి ఆలయ భూములను అన్యాక్రాంతం కాకుండా పరిరక్షిస్తామని స్థానిక తహసిల్దార్ కృష్ణనాయక్, జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమీషనర్ ఏ సులోచనలు అన్నారు. ఆలయ భూముల పరిరక్షణ కోసం గ్రామ ప్రముఖులు జిల్లా కలెక్టర్, తహసిల్దార్‌కు చేసిన ఫిర్యాదు మేరకు వారు ఆలయ భూముల పరిసరాలను పరిశీలించారు. ఆలయ భూములలో అక్రమ నిర్మాణాలకు ఎవరు పాల్పడినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమానస్పదంగా ఉన్న భూమిలో జరుగుతున్న కట్టడాలను వెంటనే ఆపివేయాలని వారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు బి సుమతి, అంబటి నాగిరెడ్డిలతో పాటు గ్రామ ప్రముఖులు చేకూరి గణేష్, పొట్లపల్లి చిన్నస్వామి, ఏర్పుల రాకేష్, మాచర్ల యాదగిరి, ఏరుపల దామోదర్, గణేష్, చింతకింది అజయ్, ఏర్పుల నవీన్, శ్రీనాథ్, మహేష్ తదితరులు ఉన్నారు.

## బాలికలు బ్యాడ్ టచ్‌పై అవగాహన కలిగి ఉండాలి

**ప్రజాపక్షం/ నిడమానూరుః** లైంగిక వేధింపులు బ్యాడ్ టచ్ పై బాలికలు అవగాహన కలిగి ఉండాలని మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్ రాజు విద్యార్థులకు సూచించారు. ఇటీవల స్థానిక ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయుడిపై లైంగిక ఆరోపణలు వచ్చిన మీదట మంగళవారం స్థానిక మోడల్ స్కూల్లో షీ టీంతో కలిసి అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్‌పి రాజశేఖర్ రాజు మాట్లాడుతూ ఇతర వ్యక్తులు బాలికల పట్ల అనుచితంగా ప్రవర్తించే విధానాన్ని గమనించి తల్లిదండ్రులకు తెలియజేయాలని అదేవిధంగా విద్యార్థులు సమాజంలో సత్ప్రవర్తన కలిగి ఉండాలన్నారు.అత్యవసర సమయంలో డయల్ 100 యొక్క ఉపయోగం షీ టీం వల్ల ఉన్న




ఉపయోగాలు సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఆవశ్యకత తదితర విషయాలపై విద్యార్థులకు విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆలియా సిఐ జనార్ధన్ గౌడ్, ఎస్ఐ గోపాలరావు, షీ టీమ్ ఎస్ఐ నరేష్ పాఠశాల ప్రిన్సిపల్ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలు అమలు పర్చడంలో విఫలం




**ప్రజాపక్షం/మోటకొండూర్:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యి సంవత్సర కాలం ముగుస్తున్నప్పటికీ నేటికీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ అన్నారు. ఆయన మంగళవారం మోటకొండూరు మండల కేంద్రంలో సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు, రైతుబంధు, మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని ఇంత వరకు అమలు చేయలేదని ఆరోపించారు. గ్రామాలలో అఖిల పక్షాల ఆధ్వర్యంలో ఇందిరమ్మ కమిటీలు వేసి నిరుపేదలకు ఇండ్లు తక్షణమే ఏర్పాటు చేయాలని, రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు పర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గాధగాని మాణిక్యం, మండల కార్యవర్గ సభ్యులు ముసుకు పెంటారెడ్డి, ఆలేటి బాలరాజు, బోళ్ల శీను, పల్లె వెంకన్న, పసుల నరసింహ, బీరకాయల మల్లేష్, మంచాల రాధమ్మ, సొప్పరి భాగ్యమ్మ పాల్గొన్నారు.

## విఓఎలకు ప్రశంసా పత్రాలు

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** స్వయం సహాయ సంఘాలలో మహిళలకు ప్రభుత్వం అందించే రుణాలపై అవగాహన కల్పించి, వారికి రుణాలు ఇప్పించి, ఆర్థిక అభివృద్ధికి తోడ్పడి తిరిగి రుణాలు చెల్లించడంలో తోడ్పడిన మండల పరిధిలోని గౌరికుంట తండాకు చెందిన వివోఏ రమావత్ స్వామి, వివోఏ రమావత్ లలిత, వివో రమావత్ లలితలు సోమ



వారం దేవరకొండలో ఎంఎల్ఏ బాలునాయక్, పిడి శేఖర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో ప్రశంసా పత్రాలను అందుకున్నట్లు తెలిపారు.



## సిపిఐ శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కౌన్సిల్ సమావేశం దేవి శ్రీ గార్డెన్‌లో అంబటి అంజయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ శతజయంతి ఉత్సవాల సందర్భంగా నల్లగొండలో జరుగు భారత కమ్యూనిస్టు పార్టీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్, సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య, మండల కౌన్సిల్ సభ్యులు ఎలగందుల అంజయ్య,సలిగంజి వీరస్వామి, ఎల్లంకి మహేష్, బాలగని సత్యనారాయణ, నరిగె యాదయ్య, పులి పలుపుల మల్లేశం, సుద్దాల సాయికుమార్, బొడిగె సుదర్శన్, మచ్చ లక్ష్మీనారాయణ, పోషబోయిన బొందయ్య, యాస జనార్దన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి బండి సంజయ్‌ను కలిసిన తమ్మడబోయిన అర్జున్



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** దేశ వ్యాప్తంగా బీసీ కులగణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్ మంగళవారం ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా బీసీ కులగణన పూర్తయితే బడుగు, బలహీనవర్గాల జీవితాలు బాగుపడ్తాయని, బీసీల్లో అన్ని కులాలకు వారి జనాభా ప్రకారం వాటా దక్కుతుందన్నారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టిత చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించిన రోజే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వట్టె జానయ్యయాదవ్, పిల్లి రామరాజుయాదవ్, సూర్యారావు, అంజి పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ



**ప్రజాపక్షం/గుండాల :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను మంగళవారం ఆలేరు ఏడిఏ పద్మావతి, మండల వ్యవసాయ అధికారి సుజాతతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాలలో రికార్డులను పరిశీలించి స్టాక్ బుక్‌ను తనిఖీ చేశారు. అనంతరం సుద్దాల గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులు తీసుకువచ్చిన ధాన్యంను తేమ శాతాన్ని పరిశీలించారు. ఏఈవోలు క్రాంతి, రాంసింగ్, స్వేత, ప్రసన్న, ఆకాంక్షపాల్గొన్నారు.

## మానసిక ప్రశాంతతకు యోగా



**ప్రజాపక్షం/చిట్యాలః** నిత్యం అనేక సమస్యలతో సతమతమౌతున్న మానవజాతికి యోగా మానసిక ప్రశాంతతను చేకూర్చుతుందని నల్లగొండ జిల్లా చిట్యాల మండల విద్యాశాఖాధికారి పి సైదానాయక్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆయుష్ డిపార్ట్‌మెంట్, హోమియో డిస్పెన్సరీల ఆధ్వర్యంలో జరిగిన యోగాసనాల ప్రదర్శన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి మాధవి, హోమియో డాక్టర్ తయ్యబా, పిడి జానకి తదితరులు పాల్గొన్నారు.



## దేవాలయంలో అన్నదానం

**ప్రజాపక్షం/కోదాడరూరల్:** అన్ని దానాల్లో కన్న అన్నదానం చాల గొప్పదని ఆలయ కమిటి అధ్యక్షులు పత్తిపాక కృష్ణ గురుస్వామి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దొరకుంట గ్రామంలోని జాతీయ రహదారిని అనుకుని ఉన్న శ్రీగురుదత్త ధర్మశాస్త్ర ఆభయాంజనేయ స్వామి దేవాలయంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం దాత నరేందర్, నయనతార ల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాక్సింగ్‌లో ఎన్‌జి కళాశాల విద్యార్థుల ప్రతిభ



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** నాగార్జున ప్రభుత్వ కళాశాలకు చెందిన డిగ్రీ విద్యార్థులు బాక్సింగ్ లో ఇంటర్ యూనివర్సిటీ స్థాయిలో గెలుపొంది జాతీయ స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. ఉపేందర్,వ్యాయామ అధ్యాపకులు ఆదె మల్లేశం తెలిపారు. ఎం ముఖేష్, పి వినయ్, ఎస్కె నయీమ్, బి హరీష్, ఎన్. శివ కోటేష్, ఎం. ప్రణయ్,ఎం. డి సిద్దిక్ అలీ, వి. అభిరామ్ లు వివిధ బరువుల విభాగాలో ఎంపికైనట్లు తెలిపారు. త్వరలో అమృత్ సర్ లో జరిగే జాతీయ బాక్సింగ్ పోటీలలో తెలంగాణ రాష్ట్రం తరపున ఈ విద్యార్థులు పాల్గింటారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులను అభినందించిన వారిలో పరీక్షల నియంత్రణాధికారి బి. నాగరాజు, తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ వెల్దండి శ్రీధర్,డాక్టర్ వై. వి. ఆర్. ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విజయోత్సవ ర్యాలీ

**ప్రజాపక్షం/చిట్యాల:** తెలంగాణ ప్రభుత్వ ప్రజాపాలన విజయోత్సవ ర్యాలీని నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణంలో మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, కమీషనర్ వీరేందర్ లతో కలిసి కౌన్సిల్ సభ్యులు, ఉద్యోగులు, కార్మికులు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చినవెంకట్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన విజయవంతంగా ప్రథమ సంవత్సరం పూర్తి చేసుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, కౌన్సిలర్లు రెమిడాల లింగస్వామి, జడల పూలమ్మ, బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, జమాండ్ల జయమ్మ తదితరులు పాల్గొన్నారు.



## యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరం



**ప్రజాపక్షం/నూతనకల్:** యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ మహేంద్రనాథ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు డ్రగ్స్, సైబర్ నేరాలపై పోలీసు కళాజాత ప్రదర్శనతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుట్కా, గంజాయి, మత్తు మందులు, సైబర్ నేరాలపై పోలీస్ శాఖ పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అపరిచిత వ్యక్తులకు తమ వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా, ఓటిపి వివరాలను చెప్పవదన్నారు. సైబర్ నేరాలకు గురైతే 1930, ఎవరైన వేధింపులకు గురైతే 100 టోల్ ఫ్రీ నెంబర్‌లకు ఫిర్యాదు చేయాలన్నారు. మండల విద్యాధికారి రాములు నాయక్, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, హోంగార్డు రమేష్, కళాజాత బృందం ఇన్‌చార్జీ యల్లయ్య, గోపయ్య, గురులింగం, కృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్ఎంకె ఇథనాల్ ఫ్యాక్టరీ అనుమతులను రద్దు చేయాలి



**ప్రజాపక్షం/మోతె:** మండలంలోని రావిపహాడ్ గ్రామంలో నిర్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరి నిర్మాణ అనుమతులను ప్రభుత్వం రద్దు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం ఫ్యాక్టరి ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండానే కేంద్ర ప్రభుత్వం ఫ్యాక్టరి నిర్మాణానికి అనుమతులు ఇవ్వడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. కంపెనీ నిర్మాణంతో చుట్టుపక్కల సుమారు 10 కిలోమీటర్ల మేర ఎడారిగా మారే ప్రమాదం ఉందన్నారు. మనుషుల ప్రాణాలు, పశుపక్షాదిలు, పర్యావరణం కలుషితం చేసే ఫ్యాక్టరి నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ చేసిన తరువాతనే నిర్మాణ పనులు చేపట్టాలని లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కారింగుల వెంకన్న, కొత్తపల్లి రేణుక, ఎర్ర అఖిల్ కుమార్, పేర్ల నాగయ్య, చెరుకు ఎల్లయ్య, కాకి నారాయణ రెడ్డి, సందీప్, దిలీప్, హరిబాబు, లింగయ్య, వీరబాబు, సయ్యద్, హుస్సేన్, గణేష్ పాల్గొన్నారు.

## 5న జర్నలిస్టులకు ఉచిత మెగా హెల్త్ క్యాంప్




**ప్రజాపక్షం/ నల్లగొండ:** యశోద హాస్పిటల్, మలక్‌పేట సౌజన్యంతో ఈనెల ఐదున నల్లగొండ జిల్లా కేంద్రంలోని టిఎన్‌జిఓ భవనంలో జర్నలిస్టులకు మెగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు ప్రెస్ క్లబ్,నల్లగొండ ప్రతినిధులు తెలిపారు. ఈమేరకు మంగళవారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంయుక్త మీడియా సమావేశం లో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, మీడియా కార్యదర్శి కిరణ్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆశ్వాక్ అహ్మద్, మలక్ పేట యశోదా హాస్పిటల్స్ సీనియర్ మేనేజర్ వాసు కిరణ్ రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ సాజిద్ లు మాట్లాడుతూ నిరంతరం ఉరుకుల పరుగుల జీవితంలో జర్నలిస్టులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని, వారి సంక్షేమం కోసమే ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన కార్తీక వనభోజనాలకు జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేశారని తెలిపారు. అదేవిధంగా ఈనెల 5న జర్నలిస్టుల వారి కుటుంబ సభ్యులకు ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నామని,యశోద హాస్పిటల్స్ సహకారంతో జిల్లా కేంద్రంలోని టిఎన్‌జిఓ భవనంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను నా సమస్యగా పరిష్కరిస్తా



**ప్రజాపక్షం /హాలియా:** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నా సమస్యలుగా భావించి వాటిని వెంటనే పరిష్కారం చేస్తానని సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా మంగళవారం హాలియా మున్సిపాలిటీలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పదేళ్ల పాటు రాక్షస పాలన సాగిందని ఈ పాలనలో ప్రజా సమస్యలు, అభివృద్ధి పూర్తిగా విస్మరించారని చెప్పారు. పదేళ్లపాటు ప్రతిపక్ష పార్టీ చేసిన అరాచకాలు తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్లపాటు వెనక్కి నెట్టాయని ఈ బాధలు భరించలేని ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి, పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్, కౌన్సిలర్లు ప్రసాద్ నాయక్, వెంకటయ్య, వెంకట్ రెడ్డి, పిల్లి ఆంజనేయులు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలే ధ్యేయంగా...



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** శాంతిభద్రతలే ధ్యేయంగా నూతన పోలీస్ సిబ్బంది పని చేయాలని హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ హుజూర్‌నగర్ సర్కిల్ పరిధిలోని ఐదు పోలీస్‌స్టేషన్‌లకు 31 మంది కొత్త కానిస్టేబుల్స్‌కు పోస్టింగ్‌లు ఇచ్చారు. వారితో సీఐ చరమందరాజు మాట్లాడారు. పోలీస్ విధుల గురించి,ప్రజలతో ఎలామమేకం కావాలి,సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎలా ఉపయోగించుకోవాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. సూర్యాపేట జిల్లాకు, హుజూర్‌నగర్ సర్కిల్‌కు మంచి పేరు తెచ్చే విధంగా తమ విధుల పట్ల బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐదు పోలీస్‌స్టేషన్‌లకు సంబంధించిన ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రపాలకుడికి ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్ మండల పరిధిలోని బూరుగడ్డలో వేంచేసిన శాల్మలీకంద ఆదివరహా లక్ష్మీ నృసింహావేణుగోపాల స్వామి ఆలయంలో ఉన్నటువంటి క్షేత్రపాలకుడు శ్రీఅభయాంజనేయ స్వామి కి మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. పంచామృతాభిసేఖము,108 తమలపాకులచే ఆకుపూజ,గంధ సింధూరము,పానకం,వడపప్పు,పండ్లు,నారికేళము,పులిహోర,వడమాల ప్రసాదనివేదనలతో పూలదండ అలంకరణ సమితా పూజాకార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య గౌడ్,ఈవో ఎంపి.లక్ష్మణ్ రావు,ధర్మకర్తలు గంధం అంజయ్య,తిపిరిశెట్టి హరీష్,వేముల నరసింహారావు,కోల కృష్ణప్రసాద్,పెనుబెల్లి హనుమంతరావు,మేరిగ కవిత,ఆలయ అర్చకులు ముడుంబై హరీష్‌కుమారాచార్యులు,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హుండీ ఆదాయం లెక్కింపు



**ప్రజాపక్షం/మునగాల:** మండల పరిధిలోని బరాఖత్ గూడెం గ్రామంలోని స్వయంభుగా వెలసిన శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ హుండి ఆదాయాన్ని మంగళవారం దేవస్థాన అధికారులు, ఆలయ కమిటి చైర్మన్ ఆధ్వర్యంలో హుండిని లెక్కించారు. దేవాలయ ఎండోమెంట్ మిర్యాలగూడెం డివిజన్ అధికారి ఏడుకొండలు మాట్లాడుతూ శ్రీవెంకటేశ్వరస్వామి హుండిలో వచ్చిన ఆదాయం 96,285 రూపాయలు వచ్చిందని, దేవాలయంలో సంవత్సరంలో మూడు దఫాలుగా ఆదాయాన్ని లెక్కించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎవో వెంకటచలపతి, నూతన ఎవో సత్యనారాయణ, దేవాలయ అర్చకులు కందాల శ్రీనివాసచార్యులు, దేవాలయ కమిటి నిర్వాహకులు పొలిశెట్టి శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాలె సామ్యేలు, ఇనుగుర్తి వీరచారి, చిర్ర నరేష్, వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పరస్పర సహకారంతో ముందుకు

**ప్రజాపక్షం/కోదాడ:** పండ్ల వ్యాపారస్తులు ఐక్యంగా ఉండి పరస్పర సహకారంతో సంఘాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఆ సంఘం గౌరవ అధ్యక్షులు షేక్ బషీర్ అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని వారి కార్యాలయంలో సంఘం అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ షమిఉల్లాతో కలిసి సంఘ నిధి నుండి పదిమంది సభ్యులకు వడ్డీలేని రుణాలను అందజేసి మాట్లాడారు. పండ్ల వ్యాపారస్తులు అధిక వడ్డీలకు తీసుకుని ఆర్థికంగానష్టపోకుండా సంఘం కల్పించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సంఘ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో పండ్ల వ్యాపారస్తుల నాయకులు ఇస్మాయిల్, సుభాని, జానీ, సలీమా, లాల్‌బాబు, మోయిన్ తదితరులు పాల్గొన్నారు.



## దరఖాస్తు ఆహ్వానం

**ప్రజాపక్షం /మునుగోడుః** మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న సివిక్స్ పిఈటి మహిళ ఉపాధ్యాయ పోస్టులకు అర్హులైన మహిళ అభ్యర్థులు కస్తూర్బాగు పాఠశాలలో రెండు రోజులలో దరఖాస్తు చేసుకోవాలని ఎంపికైన ఉపాధ్యాయులు ఈ విద్యా సంవత్సరానికి అర్హులవుతారని ఆ పాఠశాల ప్రత్యేక అధికారి సిహెచ్ పుష్పలత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## గుర్తింపు లేని ఇంటర్ కళాశాలల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు



**ప్రజాపక్షం/దేవరకొండ:** ఏబివిపి దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం దేవరకొండలో ఉన్నటువంటి పలు ప్రైవేట్ జూనియర్ కళాశాలలకు పర్మిషన్ లేకుండా నడిపిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతున్న భవిత జూనియర్ కళాశాల వద్ద ఏబివిపి నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో నల్గొండ విభాగ్ హాస్టల్స్ ఇంచార్జీ యలమల గోపిచంద్ మాట్లాడుతూ పట్టణంలోని గాయత్రి జూనియర్ కళాశాల, భవిత జూనియర్ కళాశాల, శ్రీసత్యసాయి జూనియర్ కళాశాల, కొండమల్లేపల్లిలోని సాయి ప్రకాస్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు పొందిన విద్యార్థులు ఇప్పటికి సదరు కళాశాలలకు పర్మిషన్లు లేవని తక్షణమే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న కళాశాలలపై విద్యాధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేడమోని సంతోష్, శంకర్, ప్రేమ్, ప్రవీణ్, బన్ని, ఆకాష్, విజయ్, నాగరాజు పాల్గొన్నారు.

## ఎంఎల్ఏ పరామర్శ



**ప్రజాపక్షం/చందంపేట:** చందంపేట మండల పరిధిలోని సుద్దబాయి తండా గ్రామానికి చెందిన వంకుడావత్ డాకియా మరణించిన విషయం తెలుసుకొని దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో డాకియా పార్థివ దేహానికి నివాళులర్పించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా కల్పించిన దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్. ఆయన వెంట నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, వెంకటయ్యగౌడ్, మాజీ ఎంపిపి బిక్కు, సినియర్ నాయకులు పాపానాయక్, డిండి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు, హరికృష్ణ, వెంకటయ్య ఉన్నారు.

## విజయోత్సవాలు...



**ప్రజాపక్షం/దేవరకొండ :** దేవరకొండ మునిసిపాలిటి ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా మూడవ రోజు మంగళవారం అనేక సామాజిక కార్యక్రమాలు విజయోత్సవ ర్యాలీ, జలాశయాల పరిశుభ్రత కార్యక్రమాలు, పిపిఈ కిట్ల పంపిణి, ఉత్తమ కార్మికులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ మెప్మా మహిళా శక్తి స్వయం సహాయక గ్రూపులకు రూ. 51లక్షల చెక్కును పంపిణి చేశారు. మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, కమిషనర్ సుదర్శన్ పాల్గొన్నారు.

# శ్రీకాంతాచారి ఆశయ సాధనకు కృషి



**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్:** అమరుడు శ్రీకాంతాచారి ప్రాణ త్యాగం తోనే తెలంగాణ ఉద్యమం మరింత బలపడి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి మూల మని నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అసువులు బాసిన అమర వీరుడు కాసోజు శ్రీకాంతాచారి అని గుర్తు చేశారు.శ్రీకాంతాచారి 15వ వర్ధంతి సందర్భంగా మంగళవారం నల్లగొండ మాజీ శాసనస భ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి నల్లగొండ పెద్ద గడి యారం సెంటర్ లో ని విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివా ళులర్పించారు.ఈ సం దర్భంగా మాట్లాడుతూ అమరుడు కాసోజు శ్రీకాంతాచారి కాంగ్రెస్ పార్టీ వైఖరి కారణంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇక రాదేమోనని తన ప్రాణం త్యాగంతోనైనా ప్రత్యేక తెలం గాణ రాష్ట్రం సిద్ధిస్తుందని ఆశించి ప్రాణ త్యాగం చేశారని వివరించారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, సిం గం రామ్మోహన్, కౌన్సిలర్ మారగో నిగణేష్, కో ఆప్షన్ సభ్య లు జమాల్ ఖాద్రి రంజిత్,కౌకూరి వీరా చారి,మాజీ కౌన్సిలర్ రావుల శ్రీని వాస రెడ్డి,మెరుగు గోపి, కందుల లక్ష్మయ్యలు తదితరులు పాల్గొన్నారు.

# చండూరు మున్సిపాలిటీలో విజయోత్సవాలు



**ప్రజాపక్షం/చండూరుః** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం పూర్తిఅవుతున్న సందర్భంగా రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా మంగళవారం అర్బన్ డే సందర్భంగా చండూరు మున్సిపాలిటీలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఇందిరాగాంధీ చౌరస్తా నుండి ఎస్‌బిఐ వరకు ప్రజాప్రతినిధులు , అధికారులు , మహిళా సంఘాల సభ్యులు ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం చండూరు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న జివిపి స్థలాలను గుర్తించి శుభ్రం చేశారు. మహిళా సంఘాల సభ్యులతో రంగోలి కార్యక్రమం నిర్వహించారు. మున్సిపాలిటీకి చెందిన మహిళాసంఘాల స భ్యులకు బ్యాంక్ లింకేజీ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం చండూరు పిహెచ్‌సి వైద్యులచే మున్సిపల్ సిబ్బందికి హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. చండూరు ఆర్డీవో శ్రీదేవి, తహసీల్దార్ దశరథ, మున్సిపల్ కమీషనర్ మున్నాన్ , ఎంపిడిఓ రాంరెడ్డి, కౌన్సిలర్లు తోకల వెంకన్న, అన్నెపర్తి శేఖర్ , వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

# విజయోత్సవ సాంస్కృతిక సారథి కళాయాత్ర



**ప్రజాపక్షం/తుంగతుర్తి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై జిల్లా కలెక్టర్ ఆదేశాలతో సమాచార పౌర సంబంధాల శాఖ పర్యవేక్షణలో మండలంలోని బండరామారం, సూర్యనాయక్‌తండ, మంచేనాయక్‌తండ గ్రామాల్లో మంగళవారం ప్రజాపాలన విజయోత్సవ కళాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు ఉచిత బస్సు, ఇందీరమ్మ ఇండ్లు, రూ. 500లకే గ్యాస్ లిండర్లు, ఇందీరమ్మ ఇండ్లు, రూ. 2లక్షల రుణమాఫీ, మహిళా శక్తి క్యాంటీన్లు, స్వయం సహాయ సంఘాలకు అందిస్తున్న నిధులు, గిరిజన శిక్షణ ఉపాధి కేంద్రాలతో అందించే పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండి కృష్ణమూర్తి, పంచాయతీ కార్యదర్శులు మహేందర్, వెంకటేశ్వర్లు, చైతన్య, సాంస్కృతిక సారథి టీం లీడర్లు ఈర్ల సైదులు, గడ్డం ఉదయ్, వెన్నెల నాగరాజు, పాలకుర్తి శ్రీకాంత్, డప్పు శంకర్, ఉపేందర్, మంజుల, సిరిపాంగి రాధా, శీరీష పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గ్యారంటీల గారడీ ఆరు అబద్ధాలు.. 66 మోసాలు



**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్:** అసెంబ్లీ ఎన్నికల సమయంలో 100 రోజుల్లో 6 గ్యారంటీలను గ్యారెంటీలను ఏడాదిలో 66 వాగ్దానాలను అమలు చేస్తామని చెప్పి గ్రామ,గ్రామాన తిరిగి ఓట్లు దండుకొని ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవి పొందిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండ నియోజక వర్గ ప్రజలను మోసం చేశాడని బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి మండిపడ్డారు.మంగళవారం పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోమటిరెడ్డి నల్లగొండ నియోజక వర్గ ఎమ్మెల్యేగా ఐదుసార్లు గెలుపొంది రెండుసార్లు మంత్రిగా పదవులు పొంది ప్రజలకు అందుబాటులో లేకుండా నియోజకవర్గ ప్రజలపై ధ్యాస లేకుండా అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న ఏ ఒక్క గ్యారెంటీని అమలు చేయలేదని ఆరోపించారు.కోమటిరెడ్డి కంభం కబంధహస్తాలలో గత 20 సంవత్సరాలుగా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ ఒక రేషన్ కార్డు గాని,కొత్త పెన్షన్ గాని,ఇల్లు గాని ఇప్పించిన దాఖలాలు లేవని హైదరాబాద్ కే పరిమితమై ప్రజల సమస్యను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని ఇందుకు ప్రతిపక్ష పార్టీగా బిజెపి ఆధ్వర్యంలో నల్లగొండ ప్రజల తరపున కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై చార్జి సీట్ వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాబోతున్న ప్రజల్లో ఎలాంటి మార్పులు రాలేదు వారి బతుకులు మారలేదని ఇకనైనా కనువిప్పు కలిగి ప్రజాభివృద్ధిపై దృష్టి సారించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ విలేకరుల సమావేశంలో బిజెపి నాయకులు మాధగోని శ్రీనివాస్ గౌడ్, గోలి మధుసూదన్ రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, పోతేపాక సాంబయ్య,జగ్జీవన్ రావ్,పెరిక ముని కుమార్ ,తదితరులు పాల్గొన్నారు,

## 7న సుబ్రమణ్య స్వామి కళ్యాణ మహోత్సవం

**ప్రజాపక్షం /నార్కట్ పల్లిః** మండలం పరిధిలోని చెరువుగట్టు గ్రామ శివారులోని శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి క్షేత్రంలో ఈనెల ఏడవ తారీఖున సుబ్రహ్మణ్య షష్టిని పునస్కరించుకొని స్వామివారి కళ్యాణ మహోత్సవంను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వహకులు జయారపు రామకృష్ణ, అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మలు తెలిపారు. శనివారం నిర్వహించనున్న కళ్యాణ మహోత్సవంకు భక్తులు రూ.201చెల్లించినట్లయితే గోత్ర నామాలతో కళ్యాణ మహోత్సవము జరుపబడునని వివరించారు. కళ్యాణ మహోత్సవం అనంతరం అన్నదాన కార్యక్రమం భక్తులకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి వారి కల్యాణ మహోత్సవం కు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని వారు కోరారు.

## ముగ్గుల పోటీలు...



**ప్రజాపక్షం/నందికొండః** నందికొండ మున్సిపాలిటీలో రోజు ఘనంగా ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాలు జరుగుతుండగా అందులో భాగంగా మంగళవారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో ముగ్గుల పోటీలను మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల కొండ అన్నపూర్ణ, మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముగ్గుల పోటీ అనంతరం ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా చైర్ పర్సన్ తిరుమల కొండ అన్నపూర్ణ కమిషనర్ దండు శ్రీను ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ స్థానిక ప్రజలతో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## హామీల అమలులో విఫలం



**ప్రజాపక్షం /నార్కట్ పల్లిః** ఎన్నికలలో ఇచ్చిన 6 గ్యారంటీల అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం బిజెపి నకిరికల్ నియోజకవర్గ ఇంచార్జి నకిరేకంటే మొగులయ్య హెద్దేవా చేశారు. మంగళవారం రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మండల అధ్యక్షులు కొరివి శంకర్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని నిర్వహించారు. జాతీయ రహదారి పై గల గోపలాపల్లి నుండి ఏ పి లింగోటం వరకు నిర్వహించిన బైక్ ర్యాలీలో ముఖ్య అతిథులుగా పార్టీ నియోజక వర్గం ఇంఛార్జి నకిరేకంటి మోగిలయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకన్న జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ జిల్లా కార్యవర్గ సభ్యులు లింగాల వీరయ్య జిల్లా నాయకులు మల్లెబోయిన రమేష్ మెడబోయిన శ్రీనివాస్ ఏర్పుల లింగస్వామి కూరెళ్ళ శ్రీను మండల నాయకులు అక్కినపల్లి సత్తయ్య శ్రీనివాస్ మేడి గణేష్ పాల్గొన్నారు.

## బిటిరోడ్డు పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/చండూరుః** నల్లగొండకు వెళ్లె ఆర్ అండ్ బి ప్రధాన రహదారి నుండి పడమటితాళ్ల గ్రామం వరకు మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మంజూరైన బిటి రోడ్ నిర్మాణ పనులను మంగళవారం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారం మాట్లాడుతూ ఎంఎల్ఏ రాజగోపాల్‌రెడ్డి మునుగోడు అభివృద్దే ధ్యేయంగా ముందుకు పోతున్నారని అన్నారు. చండూరు మండలంలో ఉన్న అన్ని మారుమూల గ్రామాలకు వెళ్లే మట్టి రోడ్లను బిటిరోడ్లుగా మార్చుటకు నిధులను మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కావలి ఆంజనేయులు , గంట సత్యం, మాజీ సర్పంచ్ మేకల వెంకన్న , గంట తులసయ్య, జిల్లా శ్రీను, గంట సర్సింహ్మా, సోము మల్లేష్, బుషిపాక శంకర్ , జక్కర్తి రవి, గోపి, రామస్వామి, శ్రీరాములు , కృష్ణ పాల్గొన్నారు.



# ఘనంగా దివ్యాంగుల దినోత్సవం



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌:** ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను హుజూర్‌నగర్‌లో పట్టణంలోని ఎన్ఎస్‌పి క్యాంపు పాఠశాలలో గల నందలి భవిత కేంద్రంలో సమగ్ర శిక్షా అభియాన్ విద్యాశాఖ సూర్యాపేట జిల్లా ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. అలాగే దివ్యాంగులనుద్దేశించి మండల నోడల్ అధికారి బీరెల్లి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్టు డాక్టర్ మీరా,ఐఈఆర్‌పిలు పెండెం శ్రీనివాస్,గోవింద్,సిఆర్‌పి సైదులు,ఎల్‌డీఏ అబ్దుల్,అలీం,జయరాజ్,కేర్‌గిర్ వాలంటీర్ నాగమణి,చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/తిరుమలగిరి:** మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంకుల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మం దల విద్యాధికారి శాంతయ్య మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులు తమకు వచ్చే అవకాశాలను సద్వినియోగం చేసుకోని ముందుకు సాగాలన్నారు. ఎస్ఎం ఎలక్ట్రానిక్స్ మల్లేష్, ఉపాధ్యాయులు రాంపల్లి యాదగిరి సహకారంతో దివ్యాంగ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దామెర శ్రీనివాసులు, ఫిజియోథెరఫిస్ట్ డాక్టర్ ఎ పూర్ణచందర్, ఐఆర్‌పి వాణి, భిక్షపతి, రవీందర్, నరేష్, సత్యనారాయణ, సమేష్, శ్యామ్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/అనంతగిరి:** ప్రతి సంవత్సరం డిసెంబర్ 3న రాజకీయ, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక పరంగా వికలాంగులు ఎదుగుదలను ప్రోత్సహించేలా



వికలాంగుల దినోత్సవాన్ని జరుగుంతుందని అనంతగిరి తహసిల్దార్ హిమబిందు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని భవితా కేంద్రంలో జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి తల్లాడ శ్రీనివాసరావు, జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు సలీమా, బాలాజీ నాయక్, ఐఈ ఆర్ పిలు మమత, ఓంకారమ్మ, సీఆర్పీలు వెంకటరమణ, హైమావతి పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని ఎంపిపిఎస్ భవిత కేంద్రంలో మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. అనం తరం దివ్యాంగ విద్యార్థులుకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్ర మంలో ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ బందెల స్వప్నలత, సిఆర్‌పి లింగయ్య, ఐఈఆర్పి సత్యం, గంగాభవాని, స్పెషల్ ఎడ్యూకేటెడ్ టీచర్ సుచరిత, ఫిజియోథేరఫి డా. శ్రీనివాస్, జ్యోతి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రం లోని ఎంపిపిఎస్‌లోని భవిత కేంద్రంలో దివ్యాంగులకు మంగళవారం ఆటల, పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి ఎంఈవో ఆర్. నాగేశ్వర్‌రావు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉదయ, స్పెషల్ ఎడ్యూకేషన్ ఉపాధ్యాయుడు శ్రీనునాయక్, ఐఈఆర్‌పి త్రివేణి, ఉపాధ్యా




యులు అంజయ్య, అంజాచారి, ఎంఆర్‌సి సిబ్బంది, దివ్యాంగుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** దివ్యాంగుల పట్ల అధికారులు, ప్రజలు బాధ్యతగా మెలగాలని, ప్రపంచ జనాభాలో 20 శాతం ఉన్న దివ్యాంగుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని మోటకొండూర్ తహసిల్దార్ శాంతి లాల్, ఎంపిడిఓ ఇందిరలు అన్నారు. విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాదికారి కే.రఘురాంరెడ్డి, ఐఈఆర్‌పి మంజుల, ఫిజికల్ డైరెక్టరు నాతి మల్లేశం, సీఆర్పిలు సత్తిరెడ్డి, నరేందర్‌లు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/తుర్కపల్లి:**అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా తుర్కపల్లి మండలంలో అత్యధికంగా దివ్యాంగ కూలీలకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని దినాలు కల్పించినందుకు గాను జేతురామ్ తండా గ్రామపంచాయతీ కార్యదర్శి కూరెల్ల నాగరాజు, తండా ఫీల్డ్ అసిస్టెంట్ సుజాతలను, అత్యధిక పనిదినాలు పనిచేసిన చిన్న లక్ష్మాపూర్ గ్రామపంచాయతీ దివ్యాంగ కూలి పులిగిల్ల జ్యోతిలను జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో డిఆర్‌డిఓ నాగిరెడ్డి, అడిషనల్ డిఆర్‌డిఓ సురేష్, జడ్పీ సీఈవో శోభారాణిలు వారిని అభినందించి శాలువాలతో సన్మానించారు.





## వార్షిక విజయోత్సవ వేడుక

**ప్రజాపక్షం/తిరుమలగిరి:** తుంగతుర్తి శాసన సభ్యులుగా మందుల సామేల్ విజయం సాధించి సంవత్సర కాలం పూర్తి కావడంతో వార్షిక విజయోత్సవ వేడుకలను మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు వై నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మిలాల్ నాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ చాగంటి అనసూయ రాములు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మూల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంబేద్కర్, చాగంటి రాములు, కౌన్సిలర్ భాస్కర్ నాయక్, మొగుళ్ళ జితేందర్, వంగాల దానియల్, పత్తేపురం సుధాకర్, యాదగిరి, రాములు నాయక్, బాబు, భాస్కర్, ప్రేమ్ ప్రసాద్ పాల్గొన్నారు.

## సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** తెలంగాణ రాష్ట్రంలో రెండవ అతి పెద్ద సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌లోని ప్రతి షెడ్డులో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మార్కెట్ స్వీపర్లతో కలిసి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల మార్కెట్‌లో రైతుల వద్ద కొనుగోలు చేసిన 39 బస్తాల ధాన్యాన్ని కాంటా వేసి షెడ్డులో పెట్టగా దొంగతనానికి గురవ్వడంతో దానికి స్వీపర్లే కారణని చెప్పడం సరైంది కాదన్నారు. పోయిన ధాన్యం దొరికిన తరువాతనే కూలీలు ఇస్తామని కమిషన్‌దారులు చెప్పడం సరైంది కాదన్నారు. ఎవరో చేసిన నేరానికి స్వీపర్లను బాధ్యులను చేయడం సరైంది కాదన్నారు. ఉపేందర్, జ్యోతి, గురవయ్య, సుశీలమ్మ, పద్మ పాల్గొన్నారు.



# శ్రీకాంతాచారికి ఘన నివాళులు



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌:** తెలంగాణ మలిదశ ఉద్యమ తొలిఅమరుడు కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతిని హుజూర్‌నగర్ పట్టణంలోని విశ్వబ్రాహ్మణ,కార్పెంటర్స్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఇందిరా సెంటర్‌లో శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని రోగులకు పండ్లు,బ్రెడ్డు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చేపూరి నరసింహారావు,రాగి శ్రీనివాసాచారి,తాళ్ళూరు హనుమాచారి,గోదూరి బ్రహ్మాచారి,దేశోజు ఉపేంద్రయచారి,పాలోజు వీరాచారి,చికాకుల శ్రీనివాసాచారి,నెమ్మోజు నవీన్ చారి తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కోదాడ:** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు శ్రీకాంతచారి చేసిన ప్రాణత్యాగం తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, పైడిమర్రి సత్యబాబు , పట్టణ అధ్యక్షులు ఎస్‌కె నయీంలు అన్నారు. మంగళవారం శ్రీకాంతచారి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహనికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మామిడి రామారావు, మేదర లలిత, పిట్టల బాగ్యమ్మ,



సంగిశెట్టి గోపాల్, కర్ల సుందర్‌బాబు, ఎండి ఇమ్రాన్‌ఖాన్, కాసాని మల్లయ్య, చలిగంటి వెంకట్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కోదాడ:** తెలంగాణ అమరవీరుడు శ్రీకాంతచారి అని, ఆయన ప్రాణత్యాగం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు దిక్సూచి అని విశ్వబ్రహ్మణ రాష్ట్ర నాయకులు డాక్టర్ బ్రహ్మం అన్నారు. మంగళవారం అన్ని పార్టీల నాయకులు, బిసి నాయకులు, పట్టణ ప్రముఖులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు ఎర్నేనిబాబు, పార సీతయ్య, ఉద్యమకారుడు రాయపూడి వెంకటనారాయణ, రేవూరి వెంకటచారి, పాలూరిసత్యనారాయణ, పంది తిరపయ్య, బాగ్దాద్, అనిల్ పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/తుంగతుర్తి:** తెలంగాణ మలిదశ ఉద్యమంలో విద్యార్థి ఉద్యమ నాయకుడు కాసోజు శ్రీకాంతచారి త్యాగం వెలకట్టలేనిదని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఆయన వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, శ్రీనివాస్, మనోజ్,



నాగమల్లు, వెంకటేష్, వెంకన్న పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి 15వ వర్ధంతిని మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విశ్వబ్రాహ్మణ, కార్పెంటర్స్ యూనియన్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు సలేంద్రాచారి, పట్టణ అధ్యక్షులు అమరావతి శ్రవణ్, కార్పెంటర్ యూనిటన్ పట్టణ అధ్యక్షులు బైరోజు లింగాచారి, వీరాచారి, మనోహర్, శ్రీపాది జానకి రాములు, కిరణ్, బ్రహ్మాచారి, ఉపేందర్, పరిపూర్ణ చారి, గోవిందచారి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండల కేంద్రంలో మలిదశ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి మంగళవారం ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వర్ధంతి సమావేశానికి మారగోని శ్రీనివాస్ గౌడ్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వలిగొండ మండల అధ్యక్షులు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథి జోగు అంజన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రత్యేక అతిథి కళ్లెం లక్ష్మారెడ్డి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవాధ్యక్షులు పాల్గొని ప్రసంగించారు.

